News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :187 | ఖమ్మం | గురువారం, ఆగస్టు 21, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఎకరాకు రూ.10వేల నష్టపరిహారం



భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల నష్టపరిహారం, చట్టపరంగా అందాల్సిన సాయాన్ని అందిస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. బుధవారం ఆయన కుమురంభీం జిల్లాలో పర్యటించారు. ఆసిఫాబాద్ మండలంలోని రాజురా గ్రామానికి వెళ్లే రోడ్డు కల్వర్టు వరదతో కొట్టుకుపోయిన ప్రాంతాన్ని పరిశీలించారు. కుమురం భీం ప్రాజెక్టు మరమ్మతులకు ప్రతిపాదనలు కేంద్రానికి పంపామని, అనుమతి రాగానే అంచనాలు రూపొందించి వీలైనంత త్వరగా చర్యలు చేపడతామన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాలతో పంట, పశునష్టంతోపాటు రోడ్లు చాలా దెబ్బతిన్నాయన్నారు.

వివరాలు 2లో..

## బీమాపై జీఎస్టీ మినహాయింపు ప్రయోజనం ప్రజలకు చేరాలి



జీవిత, ఆరోగ్య బీమా సేవలపై ప్రస్తుతం ఉన్న జీఎస్టీని తగ్గించినా లేదా రద్దు చేసినా ఆ ప్రయోజనం అంతిమంగా ప్రజలకు చేరాలని కేంద్ర మంత్రుల బృందానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. బుధవారం దిల్లీలో జీఓఎం సమీక్ష సమావేశానికి రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖ ముఖ్య కార్యదర్శి రిజ్వీతో కలసి ఆయన హాజరయ్యారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పన్ను మినహాయింపు ప్రయోజనం బీమా సంస్థలు సొంతం చేసుకోకుండా... వినియోగదారులకు చేరేలా చూసేందుకు ఒక యంత్రాంగాన్ని రూపొందించాలని సూచించారు. జీఎస్టీ తగ్గింపు లేదా రద్దు వల్ల రాష్ట్రాలు ఆదాయంలో కొంత భాగం కోల్పోతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే 95 లక్షల కుటుంబాలకు బీమా సేవలను అందిస్తోందని ఆయన తెలిపారు. అన్ని వ్యక్తిగత జీవిత, ఆరోగ్య బీమా పాలసీలపై

వివరాలు 2లో..





- ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎవరికి మద్దతిస్తామంటే.. స్పష్టం చేసిన కేటీఆర్
- 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువచ్చేవారికి మద్దతు అన్న కేటీఆర్
- తెలంగాణలో రెండు నెలలుగా దయనీయ పరిస్థితి ఉందని ఆందోళన
- పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి రాలేదన్న కేటీఆర్

### ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా

# కంచె ఐలయ్యను పెట్టొచ్చు కదా!

## బీసీ అభ్యర్థిని పోటీలో ఎందుకు పెట్టలే?

**2 లక్షల టన్నుల యూరియా ఇచ్చినోళ్లకే మా మద్దతు**

**ఎన్నికల తేదీ నాటికి మా వైఖరి ప్రకటిస్తం**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తాము ఎవరికి మద్దతు ఇస్తామో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి సెప్టెంబర్ 9 లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తారో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని ఆయన తేల్చి చెప్పారు.

ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో రెండు నెలలుగా దయనీయమైన పరిస్థితి నెలకొందని కేటీఆర్ అన్నారు. యూరియా కోసం రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేతకానితనం వల్ల ఇలాంటి పరిస్థితి దాపురించిందని విమర్శించారు.

వివరాలు 2లో..

## రాష్ట్రంలో కొత్త మద్యం విధానం ఖరారు

**దరఖాస్తు రుసుం రూ.3 లక్షలు**
**ఆరు శ్లాబులుగా దుకాణాలు..**



రాష్ట్ర ప్రభుత్వం కొత్త మద్యం విధానాన్ని ఖరారు చేసింది. 2025-27కు సంబంధించి మద్యం దుకాణాలకు లైసెన్స్ రుసుంను ఖరారుచేస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. ఈ ఏడాది డిసెంబరు 1 నుంచి 2027 నవంబరు 30 వరకు(రెండేళ్లపాటు) ఈ విధానం అమల్లో ఉండనుంది. తిరిగి చెల్లించని దరఖాస్తు రుసుంను ఈసారి రూ.3 లక్షలుగా నిర్ణయించారు. క్రితంసారి ఇది రూ.2 లక్షలుగా ఉండేది. గతంలో మాదిరిగానే ఒకరు ఎన్నైనా దరఖాస్తులను సమర్పించవచ్చు. డ్రా పద్ధతిలో దుకాణదారులను ఎంపిక చేస్తారు. దరఖాస్తుల స్వీకరణ తేదీలను త్వరలో ప్రకటించనున్నారు.

**లైసెన్స్ రుసుం ఇలా..**

గతంలో మాదిరిగానే 2011 జనాభా ప్రాతిపదికన మద్యం దుకాణాలకు రిటైల్‌షాప్ ఎక్సైజ్ ట్యాక్స్ (ఆర్ఎస్ఈటీ)ని ఖరారు చేశారు. దీన్ని ఏటా ఆరు విడతల్లో చెల్లించాల్సి ఉంటుంది. 6 శ్లాబ్‌లు: జనాభా 5,000లోపు ఉన్న ప్రాంతాలకు రూ.50 లక్షలు, 5,001-50,000 మధ్య ఉంటే రూ.55 లక్షలు, 50,001-1,00,000 మధ్య అయితే

వివరాలు 2లో..

# గోదావరి ఉగ్రరూపం

**భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక**
**తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ మధ్య నిలిచిన రాకపోకలు**

కాళేశ్వరం, మహాదేవపూర్, వాజేడు, ఏటూరునాగారం రూరల్, భద్రాచలం, శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: భారీ వర్షాలకు రాష్ట్రంలో వాగులు వంకలు పొంగిపొర్లుతుండగా నదుల్లో ప్రవాహాలు భారీగా పెరిగాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం వద్ద ప్రాణహిత, గోదావరి నదులు ఉగ్రరూపం దాల్చాయి. మహారాష్ట్ర నుంచి పోటెత్తిన ప్రాణహిత వరద త్రివేణి సంగమం

వివరాలు 2లో..



## 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు

**పార్టీ ఫిరాయింపుల కేసులో స్పీకర్ నిర్ణయం**

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయాలని స్పీకర్ నిర్ణయం తీసుకొన్నట్లు తెలిసింది. న్యాయసలహా అనంతరమే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు సమాచారం. భారాసకు చెందిన పది మంది

వివరాలు 2లో..



## హైదరాబాద్ మరింత అభివృద్ధికి మూసీ ప్రక్షాళన జరగాల్సిందే..

- సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు బంగారు గుడ్డునిచ్చే బాతు..కానీ నిలబడే జాగ, కుర్చీ ఉండదు: సీఎం రేవంత్
- అభివృద్ధిని అడ్డుకోవడానికి వచ్చే వాళ్లను ప్రజలే అడ్డుకోవాలి
- హైదరాబాద్ ను విశ్వనగరంగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది
- అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించింది
- గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కు శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..





## నేరస్థులు రాజకీయ ముసుగు వేసుకున్నారు..

- సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపాటు
- కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం
- ప్రతిపక్ష హెూదా రానీ ఏకైక పార్టీ వైసీపీ మాత్రమేనని ఎద్దేవా

ఆంధ్రప్రదేశ్ లో కూటమి పాలనలో జరు గుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ తప్పుడు ప్రచారానికి దిగిం దని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని

వివరాలు 2లో..




# 30 రోజులు కస్టడీలో ఉంటే.. పీఎం, సీఎంల పదవి రద్దు

- జైల్లో ఉన్నవారు ప్రధాని, సీఎం, మంత్రులుగా కొనసాగకుండా కొత్త బిల్లులు
- లోక్‌సభలో మూడు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టిన అమిత్ షా
- రాజకీయాల్లో నైతిక విలువలు పెంచడమే లక్ష్యమని స్పష్టీకరణ
- అరెస్టయిన 30 రోజుల్లో బెయిల్ రాకపోతే పదవిలో కొనసాగేందుకు అనర్హులు
- బెయిల్ లభించిన తర్వాతే తిరిగి పదవులు చేపట్టేందుకు అవకాశం
- ఇది ప్రభుత్వాలను అస్థిరపరిచే కుట్ర అంటూ విపక్షాల ఆందోళన
- కేంద్రంపై అసదుద్దీన్ ఒవైసీ ఆగ్రహం



జైల్లో ఉన్నవారు ప్రధాని, సీఎం, మంత్రులుగా కొనసాగకుండా కేంద్రం కొత్త బిల్లు తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఈ బిల్లుపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇచ్చారు. రాజకీయాల్లో నైతిక విలువలను పునరుద్ధరించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కీలక బిల్లు తెచ్చిందని స్పష్టం చేశారు. అరెస్ట్ అయి జైల్లో ఉన్న వ్యక్తులు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు వంటి ఉన్నత రాజ్యాంగ పదవుల్లో కొనసాగకుండా నిరోధించేందుకు ఉద్దేశించిన మూడు రాజ్యాంగ

వివరాలు 2లో..



# 2 లక్షల టన్నుల యూరియా ఇచ్చినోళ్లకే మా మద్దతు

- మొదటి పేజీ తరువాయి

ఎరువుల బస్తాల కోసం రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడూ ఇలాంటి దుస్థితి రాలేదని గుర్తు చేశారు. వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి సమీక్ష చేయలేదని అన్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖతో ఇతర శాఖలకు సమన్వయం లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క నిర్వాకం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.ఒక రైతు 3 బస్తాల యూరియా తీసుకుంటే నాన్-బెయిల బుల్ కేసు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు బ్లాక్ మార్కెట్‌లో యూరియా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీకి 51 సార్లు వెళ్లిన రేవంత్ రెడ్డి ఒక్క బస్తా యూరియా కూడా తీసుకురాలేకపో యారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు రైతులను మోసం చేస్తున్నాయని కేటీఆర్ ఆరోపించారు.

# 30 రోజులు కస్టడీలో ఉంటే.. పీఎం, సీఎంల పదవి రద్దు

- మొదటి పేజీ తరువాయి

సవరణ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టినట్టు వెల్లడించారు. స్పీకర్ అనుమతితో సభ ముందు ఈ బిల్లులను ఉంచినట్లు ఆయన తెలిపారు.

**బిల్లుల్లోని ప్రధాన నిబంధనలు ఇవే: అమిత్ షా**

**1. జైల్లో ఉంటే పదవిలో కొనసాగలేరు**

ఏదైనా కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న వ్యక్తి.. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిగా గానీ, కేంద్ర లేదా రాష్ట్ర మంత్రిగా గానీ తన విధులను నిర్వర్తించలేరు. వారు తమ పదవిలో కొనసాగడాన్ని ఈ బిల్లులు పూర్తిగా నిరోధిస్తాయి.

**2. 30 రోజుల గడువు**

అరెస్టయిన రాజకీయ నాయకుడు 30 రోజుల్లోగా బెయిల్ పొందడంలో విఫలమైతే, 31వ రోజున వారిని పదవి నుంచి తప్పించాల్సి ఉంటుంది. ఒకవేళ ప్రధానమంత్రి లేదా ముఖ్యమంత్రి వారిని తొలగించకపోతే, చట్టప్రకారం వారు ఆ పదవిలో కొనసాగే అర్హతను వాటంతట అవే కోల్పోతారు. అయితే, న్యాయ ప్రక్రియ ద్వారా బెయిల్ పొందిన తర్వాత తిరిగి వారిని ఆ పదవుల్లో నియమించేందుకు అవకాశం ఉంటుంది.

**3. నైతిక విలువల పరిరక్షణే లక్ష్యం**

రాజ్యాంగాన్ని రూపొందించిన సమయంలో, నేతలు అరెస్ట్ అయిన తర్వాత కూడా నైతిక బాధ్యతతో రాజీనామా చేయరని బహుశా మన రాజ్యాంగ నిర్మాతలు ఊహించి ఉండరని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఇటీవల కాలంలో కొందరు ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్ట్ అయినా రాజీనామా చేయకుండా జైలు నుంచే ప్రభుత్వాలను నడుపుతున్న దిగ్భ్రాం తికరమైన సంఘటనలు దేశం చూసిందని ఆయన గుర్తుచేశారు. ఈ జాడ్యంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను, రాజకీయాల్లో దిగజార ుతున్న ప్రమాణాలను దృష్టిలో ఉంచుకునే ఈ బిల్లులను తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు.ు ఈ సందర్భంగా, ఒక మంత్రి, ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడం సరైనదేనా? అనే విషయాన్ని దేశ ప్రజలు తేల్చుకోవాలని అమిత్ షా అన్నారు.

# హైదరాబాద్ మరింత అభివృద్ధికి మూసీ ప్రక్షాళన జరగాల్సిందే..

హైదరాబాద్ ఔటర్ రీజినల్ పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులన్నాయని.. అందులో నిలబడడానికి ప్లేస్ లేదు.. కుర్చోవడానికి కుర్చీ లేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్ లో ఐటీ అభివృద్ధి అంటున్నా.. దిగ్గజ కంపెనీలున్నాయని గొప్పలు చెబుతున్నాం కానీ..ఇంత వరకు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో మౌలిక వసతులు లేవని చెప్పారు. గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కు శంకుస్థాపన చేసిన సీఎం... సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం వచ్చే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు వచ్చే వాళ్లు డబ్బులు చెల్లించి కూడా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు సీఎం. వేల కోట్ల ఆదాయం ఇచ్చే వాడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు వస్తే కుర్చోవడానికి కుర్చీలేని పరిస్థితి ఉందన్నారు. ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ను 8 నెలల్లో పూర్తి చేయాలని చెప్పారు సీఎం.

**మూసీ ప్రక్షాళన జరగాలి**

హైదరాబాద్ అభివృద్ధి జరగాలంటే మూసీ ప్రక్షాళన జరగాల్సిందేనన్నార సీఎం రేవంత్.. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లే శత్రువులని చెప్పారు. అభివృద్ధిని అడ్డుకోవడానికి వచ్చే వాళ్లను ప్రజలే అడ్డుకోవాలని సూచించారు రేవంత్. న్యూయార్క్,టోక్యో సింగపూర్ తో హైదరాబాద్ కు పోటీ పడుతుందన్నారు. మూసీ ప్రక్షాళన కొంత మందికి ఇష్టం లేదన్నారు రేవంత్ . హైదరాబాద్ ను విశ్వనగరంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు .

**మూసీ ప్రక్షాళన చేసి.. నైట్ మార్కెట్ ను అభివృద్ధి చేస్తాం**

హైదరాబాద్ అభివృద్ధి జరగాలంటే మూసీ ప్రక్షాళన జరగాల్సిందేనన్నార సీఎం రేవంత్.. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లే శత్రువులని చెప్పారు. అభివృద్ధిని అడ్డుకోవడానికి వచ్చే వాళ్లను ప్రజలే అడ్డుకోవాలని సూచించారు రేవంత్. న్యూయార్క్,టోక్యో సింగపూర్ తో హైదరాబాద్ కు పోటీ పడుతుందన్నారు. మూసీ ప్రక్షాళన కొంత మందికి ఇష్టం లేదన్నారు రేవంత్ . హైదరాబాద్ ను విశ్వనగరంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు .గచ్చిబౌలిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ కు శంకుస్థాపన చేసిన సీఎం... మూసీ వద్దంటున్నారు..ఫ్యూచర్ సిటీ వద్దంటున్నారు. ఆనాడు కూడా ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్ పోర్టును కొందరు హేళన చేశారు. నాటి సీఎంల ముందు చూపుతోనే ఇవాళ అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ కు వచ్చాయి. హైదరాబాద్ ను అభివృద్ధి చేయాలంటే మూసీ ప్రక్షాళన చేయాల్సిందే. ఓల్డ్ సిటీని గోల్డ్ సిటీగా మార్చాలంటే మూసీ ప్రక్షాళన చేయాలి. గంగా,యమునా,సబర్మతిని వాళ్లు ప్రక్షాళన చేసుకోలేదా?. గజం స్థలం దొరకనోళ్లు మూసీ మురికిలో ఇబ్బంది పడుతున్నారు.

మూసీని ప్రక్షాళన చేసి నైట్ మార్కెట్ ను అభివృద్ధి చేస్తాం. మూసీ పరివాహక ప్రాంతంలో 24 గంటలు వ్యాపారం జరిగేలా చూస్తాం. మూసీలో 24 గంటలు నీళ్లు ఉండేలా రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తాం . మూసీ రివర్ ఫ్రంట్ ను ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తాం. ట్రిపుల్ రావాలంటే నగరం విస్తరించాలి. ఎలివేటెడ్ కారిడార్లు,మెట్రోను కనెక్టివిటీ చేస్తాం అని అన్నారు రేవంత్.

# గోదావరి ఉగ్రరూపం

- మొదటి పేజీ తరువాయి

వద్ద గోదావరితో జత కట్టి భారీగా ప్రవహిస్తోంది. 12.800 మీటర్ల నీటిమట్టం నమోదు కావడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఈ సీజన్‌లో తొలిసారిగా అత్యధికంగా 10,43,840 క్యూసెక్కుల ప్రవాహం నమోదైంది. భద్రాచలం వద్ద బుధవారం రాత్రి 10 గంటలకు ప్రవాహం 48 అడుగులకు చేరడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రామాలయానికి వచ్చే భక్తులు గోదావరి స్నానఘట్టాల వద్దకు వెళ్లకుండా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మరోవైపు కృష్ణా పరీవాహకంలోని శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉధృతి కొనసాగుతోంది. దీంతో ప్రాజెక్టు 10 క్రస్ట్‌గేట్లను 18 అడుగుల పైకి ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ 26 గేట్లలో 20 గేట్లను 13 అడుగులు, 6 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు వద్ద బుధవారం సాయంత్రానికి 57.20 అడుగుల ఎత్తులో గోదావరి ప్రవహిస్తోంది. ఎగువప్రాంతం నుంచి వస్తున్న ప్రవాహంతో 163వ నంబరు జాతీయ రహదారి రేగుమాకుగండి వద్ద నీట మునిగింది. దీంతో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. గంటగంటకు పెరుగుతున్న ప్రవాహంతో వాజేడు మండల కేంద్రంలోని గృహాలు, ప్రార్థనాలయాల చుట్టూ వరద చేరింది. తీవ్రతను గుర్తించిన అధికారులు 15 కుటుంబాలకు చెందిన 34 మందిని పునరావాస కేంద్రానికి తరలించారు. ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం వద్ద 16 మీటర్లకు వరద చేరడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.

**నేడు, రేపు ఓ మోస్తరు వర్షాలు**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. మధ్యప్రదేశ్‌పై 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, మరోవైపు ఒడిశాపై రుతుపవన గాలులతో ద్రోణి ఉందని.. వీటి ప్రభావంతో వర్షాలు పడతాయని పేర్కొంది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వివరించింది. బుధవారం ఉదయం 8 నుంచి రాత్రి 9 గంటల వరకూ అత్యధికంగా జైనూర్(కుమురంభీం జిల్లా)లో 2.9 సెం.మీ వర్షపాతం నమోదైంది.

**మిగిలింది కన్నీళ్లే..**

తన పంట దెబ్బతిందని చూపుతున్న ఈ రైతు బద్దం శ్రీనివాస్. ఆదిలాబాద్ జిల్లా సొనాల గ్రామం. నాలుగున్నర ఎకరాల్లో పత్తి సాగు చేయగా ఇటీవల కురిసిన భారీ వర్షానికి పొలంలో నుంచి వరద పారి రెండెకరాల్లో పంట కనిపించనంతగా వర్షపు నీరు నిలవగా మిగతా రెండున్నర ఎకరాల్లో పూర్తిగా దెబ్బతింది. దాదాపు రూ.లక్ష పెట్టుబడి నష్టపోగా.. భూమిలో మళ్లీ ఇప్పట్లో సాగు చేసే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# నమస్కారం చేసిన రోబో.. తిరిగి నమస్కరించిన చంద్రబాబు...

మంగళగిరిలో జరిగిన ఓ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఊహించని అతిథి నుంచి ఆత్మీయ స్వాగతం లభించింది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయనకు, ఓ రోబో ఎదురొచ్చి నమస్కారం చేసింది. ఈ అనూహ్య పలకరింపునకు ఆశ్చర్యపోయిన చంద్రబాబు, ఆ రోబోకు ప్రతి నమస్కారం చేశారు. ఈ ఆసక్తికర ఘటన అక్కడ ఉన్నవారిని ఎంతగానో ఆకట్టుకుంది.మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్‌లో ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం నుంచే విశాఖపట్నం, రాజమహేంద్రవరం, అనంతపురం, తిరుపతిలలో ఏర్పాటు చేసిన మరో నాలుగు హబ్‌లను కూడా వర్చువల్ విధానంలో ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, నాదెండ్ల మనోహర్, మాజీ ఎంపీ గల్లా జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా, పది మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. 'ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త'




అన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రతన్ టాటా ఆలోచనలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని, ఆయన ఆశయాలను సజీవంగా ఉంచేందుకే ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఐదు కేంద్రాల్లో జీఎంఆర్, గ్రీన్‌కో, మేఘా, అదానీ, జిందాల్ వంటి ప్రముఖ సంస్థలు యువతకు శిక్షణ ఇస్తాయని వివరించారు.

టాటా సన్స్ సీఈఓ చంద్రశేఖరన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని ప్రశంసించారు. ఈ ఇన్నోవేషన్ హబ్‌లు నూతన ఆవిష్కరణలకు గొప్ప వేదికగా నిలుస్తాయని ఆయన అన్నారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, యువత సవాళ్లను అవకాశాలుగా మార్చుకునేందుకు ఈ కేంద్రాలు దోహదపడతాయని, ఆంధ్రప్రదేశ్‌ను ఆవిష్కరణల హబ్‌గా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# నేరస్థులు రాజకీయ ముసుగు వేసుకున్నారు..

- మొదటి పేజీ తరువాయి

ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజల్లో భయాందోళనలు సృష్టించడమే లక్ష్యంగా అమరావతి కొట్టుకుపోతుందని, బెజవాడ మునిగిపోతుందని పోస్టులు పెట్టి వైరల్ చేస్తున్నారని విమర్శించారు. రాయలసీమలో రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయని, చంద్రబాబు సారథ్యంలో వాటర్ మేనేజ్మెంట్, ఫ్లడ్ మేనేజ్మెంట్ తో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నామని చెప్పారు.

రాష్ట్రంలో అభివృద్ధి పనులు కొనసాగితే తమ ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందనే భయాందోళనలతో వైసీపీ నేతలు ఇలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నేరస్థులు రాజకీయ ముసుగు ధరించి పార్టీని నడుపుతున్నారని మంత్రి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష హోదా కూడా రాని ఏకైక పార్టీ వైసీపీ మాత్రమేనని ఎద్దేవా చేశారు. భారతీయులంతా పండుగలా జరుపుకునే ఆగస్టు 15 వేడుక రోజు జాతీయ జెండాను కూడా ఎగరవేయకుండా మాజీ ముఖ్యమంత్రి జగన్ వింత పోకడలకు తెరలేపారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

# రాష్ట్రంలో కొత్త మద్యం విధానం ఖరారు

- మొదటి పేజీ తరువాయి

రూ.60 లక్షలు, 1,00,001-5,00,000 ఉన్న ప్రాంతాలకు రూ.65 లక్షలు, 5,00,001-20,00,000 ఉంటే రూ.85 లక్షలు, 20 లక్షలకుపైగా జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.1.1 కోట్లుగా నిర్ణయించారు.

విక్రయాలు పది రెట్లు దాటితే 10% పన్ను

మద్యం దుకాణం టర్నోవర్ వార్షిక లైసెన్స్ రుసుముకు పది రెట్లు దాటితే విక్రయాలపై 10% షాప్ టర్నోవర్ ట్యాక్స్‌ను వసూలు చేస్తారు. స్పెషల్ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ఏటా రూ.5 లక్షలుగా నిర్ణయించారు.

జీహెచ్‌ఎంసీకి అవతల 5 కి.మీ. పరిధిలోని దుకాణాలకు జీహెచ్‌ఎంసీలోని దుకాణాల లైసెన్స్ రుసుమే ఉంటుంది. ఇదే నియమం రాష్ట్రంలోని మిగిలిన కార్పొరేషన్లకూ వర్తించనుంది. మున్సిపాలిటీ లేదా సెమీఅర్బన్ ప్రాంతాల్లో ఈ పరిధిని 2 కి.మీ.గా నిర్ణయించారు.

రాష్ట్రమంతటా దుకాణాలను ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకే తెరిచేందుకు అనుమతించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మాత్రం రాత్రి 11 గంటల వరకు అమ్మకాలు సాగించే వెసులుబాటు కల్పించారు.

రూ.5 లక్షలను అదనంగా చెల్లించి వాక్-ఇన్ స్టోర్ తరహాలో మద్యం దుకాణాన్ని నిర్వహించుకునే వెసులుబాటు కల్పించారు.

2,620 దుకాణాల్లో.. గౌడ సామాజికవర్గానికి 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% రిజర్వేషన్లు కేటాయించారు.

**క్రితంసారి రూ.2,629 కోట్ల ఆదాయం**

క్రితంసారి మద్యం దుకాణాల కోసం 1,31,490 దరఖాస్తులు వచ్చాయి. వీటి రూపంలోనే రూ.2,629 కోట్లు ఖజానాకు జమయ్యాయి. ఈసారి దరఖాస్తు రుసుమును రూ.లక్ష పెంచినా అంతమేర ఆదాయం లభించకపోవచ్చనే చర్చ సాగుతోంది. క్రితంసారి ఏపీ ప్రాంత వ్యాపారులు పెద్దఎత్తున దరఖాస్తులు దాఖలుచేశారు. ఈసారి ఆంధ్రప్రదేశ్ మద్యం విధానంలో మార్పులు చేయడంతో అక్కడి వ్యాపారులు తెలంగాణలో అంతగా ఆసక్తి చూపకపోవచ్చనే ప్రచారం సాగుతోంది.

# 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 25న సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన విషయం తెలిసిందే. దానిపై అడ్వొకేట్ జనరల్‌తో, సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ చర్చించారని సమాచారం. ఆ తర్వాతే ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయం తీసుకొన్నట్లు తెలిసింది. కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేయాలని భారాస కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారందరికీ నోటీసులు ఇచ్చి, వివరణ తీసుకొన్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. ఇందులో ఒకరిద్దరు తాము కాంగ్రెస్‌లో చేరలేదని ప్రకటించారు.

# బీమాపై జీఎస్టీ మినహాయింపు ప్రయోజనం ప్రజలకు చేరాలి

- మొదటి పేజీ తరువాయి

జీఎస్టీని మినహాయించడంపై సమావేశంలో చర్చించినట్లు విలేకరులకు భట్టి తెలిపారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాలు ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని బుధవారం దిల్లీలో భట్టి విక్రమార్క కలిసి అభినందించారు.

# ఎకరాకు రూ.10వేల నష్టపరిహారం

- మొదటి పేజీ తరువాయి

ఇసుక మేటలు వేసి పంట నష్టపోయిన వారిని కూడా పరిహారం పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. జైనూర్ మండలం మార్లవాయి గ్రామ ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలలో మంగళవారం రాత్రి బస చేసిన మంత్రి జూపల్లి బుధవారం ఉదయం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. అనంతరం వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. సరిగా చదవడం, రాయడం, లెక్కలు అడిగినా చెప్పకపోవడంపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు.

# పాప్యులర్ ప్లాన్ కు మంగళం పాడిన ఎయిర్ టెల్!

ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ తన ప్రీపెయిడ్ వినియోగదారులకు షాక్ ఇచ్చింది. అత్యంత ఆదరణ పొందిన రూ. 249 రీచార్జ్ ప్లాన్‌ను నిలిపివేసింది. దీంతో రోజువారీ డేటా, అపరిమిత కాల్స్ వంటి ప్రయోజనాలు కోరుకునే కస్టమర్లు ఇకపై కనీసం రూ. 299తో రీచార్జ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మార్పు ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్‌లో "ధర సవరించబడింది" అనే గమనికతో స్పష్టమైంది.ఇప్పటివరకు అందుబాటులో ఉన్న రూ. 249 ప్లాన్ ద్వారా వినియోగదారులకు 24 రోజుల వ్యాలిడిటీతో పాటు రోజుకు 1 జీబీ డేటా, అపరిమిత వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు లభించేవి. దీనికి అదనంగా ఉచిత హలో ట్యూన్స్, ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీమ్ కంటెంట్, రూ. 17,000 విలువైన పెర్‌ప్లెక్సిటీ ప్రో సబ్‌స్క్రిప్షన్ వంటి అదనపు ప్రయోజనాలు కూడా ఉండేవి. ఇప్పుడీ ప్లాన్‌ను తొలగించడంతో, ఈ ప్రయోజనాలన్నీ కోల్పోయినట్లయింది.రూ. 249 ప్లాన్ స్థానంలో ఇప్పుడు రూ. 299 ప్లాన్ ప్రామాణికంగా మారింది. ఈ ప్లాన్‌లో దాదాపు అవే ప్రయోజనాలు ఉన్నప్పటికీ, వ్యాలిడిటీని 28 రోజులకు పెంచారు. అంటే, వినియోగదారులు దాదాపు అవే సౌకర్యాల కోసం అదనంగా రూ. 50 చెల్లించాల్సి ఉంటుంది. కాకపోతే, 4 రోజులు అదనపు వ్యాలిడిటీ లభిస్తుంది.గమనించాల్సిన విషయం ఏమిటంటే, మార్కెట్ లీడర్ అయిన రిలయన్స్ జియో కూడా గతంలోనే తన రూ. 249 ప్లాన్‌ను నిలిపివేసింది. ఇప్పుడు ఎయిర్‌టెల్ కూడా అదే బాటలో నడిచింది. ప్రస్తుతం భారత టెలికాం మార్కెట్‌లో వొడాఫోన్ ఐడియా (వీఐ) మాత్రమే రూ. 249 ప్రీపెయిడ్ ప్లాన్‌ను అందిస్తున్న ఏకైక సంస్థగా నిలిచింది. టెలికాం కంపెనీలు తమ ఆదాయాన్ని పెంచుకునే క్రమంలో తీసుకుంటున్న ఈ నిర్ణయాలు వినియోగదారులపై నేరుగా ప్రభావం చూపుతున్నాయి.

# మొదటి ప్రమాద హెచ్చరిక జారీ..

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 20,**బుధవారం ఉదయం 08.15 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 43.00 అడుగులకు చేరుకున్నది . ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు . వరద పరిస్థితులను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ నెంబర్లకు సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# సర్వదేవతల సమ్మేళనం.బొడ్రాయి సంబురం: ఉక్కుర్తి నవీన్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 20.**వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో బుధవారం నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకల్లో యూత్ అధ్యక్షుడు ఉక్కుర్తి నవీన్ బజరంగ్ యూత్ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దుష్టశక్తులు, ప్రకృతి ప్రకోపాల నుంచి కాపాడే సర్వదేవతల స్వరూపం బొడ్రాయి అని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి నవీన్ బజరంగ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు




**సంగారెడ్డి జిల్లా సీ కే న్యూస్** సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు వస్తున్న ఇన్ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులతో ప్రాజెక్టు నీటి మట్టాలు, సాగు సౌకర్యాలు, పునరుద్ధరణ పనుల పురోగతిని సమీక్షించారు. లెఫ్ట్ అండ్ రైట్ కెనాల్ లకు నిర్మాణ పనులు జరుగుతున్నాయని వాటిని వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. రైతులకు సకాలంలో నీటి సరఫరా అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో వంతెనలు, రహదారుల పరిస్థితిని విచారించారు.




**సీ కే న్యూస్** సంగారెడ్డి జిల్లా, కంగ్టి మండలం, నాగుర్ -%ఎ% గ్రామంలో విద్యార్థుల సంఖ్యకు తగినంతగా ఉపాధ్యాయులు ఉండలాని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేశారు. వివరాల్లోకి వెళితే ఎంపీపీఎస్ నాగూర్ - కే పాఠశాలలో 4 గురు ఉపాధ్యాయులు ఉండగా ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల సర్దుబాటులో ఇద్దరు ఉపాధ్యాయులను వేరే పాఠశాలలో సర్దుబాటు చేశారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 2 ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. ఈ పాఠశాలలో 70 మంది విద్యార్థులు ఉన్నారు, వారి సంఖ్యకు తగినట్టుగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని పాఠశాల చైర్మన్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాధికారిని సవినయంగా కోరారు.

# ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలి...

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- భూముల సర్వే పూర్తి చేసి భూ సేకరణ నోటిఫికేషన్ జారీ
- నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సమీక్షించిన అదనపు కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -20:** నీటిపారుదల ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.

కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి నీటి పారుదల ప్రాజెక్టుల భూ సేకరణపై సంబంధిత అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ ఎత్తిపోతల పథకంలో వివిధ ప్యాకేజీలలో మొత్తం 3778 ఎకరాల భూమి సేకరించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1964 ఎకరాల భూ సేకరణ పూర్తి చేశామని, మరో 1814 ఎకరాల భూ సేకరణ పెండింగ్ ఉందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో ప్యాకేజి 14, 15 లోని పెండింగ్ భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్యాకేజీ 13 సంబంధించి 167 ఎకరాల భూ సేకరణ నోటిఫికేషన్ జారీ చేశామని, సంబంధిత రైతులతో చర్చలు జరిపి సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. ప్యాకేజీ 6 లో 667 ఎకరాల భూమి, ప్యాకేజీ 2 లోని 510 ఎకరాల భూమి ఎంజాయ్ మెంట్ సర్వే, మార్కింగ్ సమాంతరంగా జరగాలని, వీటిని నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేసి నోటిఫికేషన్ జారీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసేందుకు టైం లైన్ పెట్టుకొని పని చేయాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం భూ సేకరణ పూర్తి చేయాలని, ఎంజాయ్ మెంట్ సర్వే, పబ్లిక్ నోటిఫికేషన్ జారీ, అవార్డు జారీ, భూముల బదలాయింపుకు నిర్దిష్ట గడువు పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ల్యాండ్ అక్విజిషన్ కలెక్టరేట్ సూపరింటెండెంట్ షాజియా సుల్తానా, ఇరిగేషన్ అధికారులు,

ఈఈ బి.అర్జున్ డిప్యూటీ ఈఈ కోటేశ్వర్ రావు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సత్యం న్యాయం మార్గ నిర్దేశం చేయనున్న మంచి సమాజాన్ని నిర్మిద్దాం. జన విజ్ఞాన వేదిక





**సి కె న్యూస్ ఆగస్టు 20 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**

ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆగస్టు 20 జాతీయ శాస్త్రీయ దృక్పథ దినోత్సవం పురస్కరించుకొని జన విజ్ఞాన వేదిక, ధర్మసాగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో వైజ్ఞానిక సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జన విజ్ఞాన వేదిక పర్యావరణ విభాగం రాష్ట్ర కన్వీనర్ ధర్మ ప్రకాష్ కీలక ఉపన్యాసం చేస్తూ, మన ఆలోచనలు, చేతలలో హేతుబద్ధత ఉండాలని, మనమంతా రాజ్యాంగం లోని ఆర్టికల్ 51 ఏ హెచ్ లో పొందుపరచబడిన శాస్త్రీయ దృక్పథం మానవతా స్ఫూర్తి ,సత్యం కోసం అన్వేషణలు చేయాలని అన్నారు. ఇంకా ఈ సదస్సులో మూఢనమ్మకాలు నిర్మూలన గూర్చి విద్యార్థులు అడిగిన సందేహాలకు ఉపాధ్యాయ బృందం కవితా దేవి, సురేష్, పద్మజ ,ప్రసన్నలు శాస్త్రీయంగా సందేహాలు నివృత్తి చేశారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులు ,ఉపాధ్యాయులు సత్యం న్యాయం ద్వారా మార్గ నిర్దేశం చేయబడిన సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం అని ప్రతిజ్ఞ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాజమ్మ, సుధీర్ రెడ్డి, రమ్యశ్రీలు పాల్గొన్నారు.

# తూరుబాక వద్ద రోడ్డు డైవర్షన్ పాయింట్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



- జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలి : కలెక్టర్ జితేష్ వి.పాటిల్.
- అత్యవసరమైతే వెంటనే 100 కు ఫోన్ చేయండి : ఎస్పీ రోహిత్ రాజు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దుమ్ముగూడెం ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 20,**ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది. కావున గోదావరి నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరూ జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు.ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ జిల్లా పోలీస్ శాఖ లోతట్టు ప్రాంత ప్రజలకు అండగా ఉంటుందని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద రహదారిపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ పాయింట్ ను తనిఖీ చేసి,ఒకవేళ గోదావరి ఉధృతి మరింతగా పెరిగినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం భద్రాచలం వద్ద కరకట్టపై నుండి గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు. భద్రాచలం పట్టణవాసులతో పాటు పరిసర లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని,అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలివెళ్లే విధంగా సిద్ధంగా ఉండాలని సూచించారు.అక్కడ విధులలో ఉన్న ఎన్ డి ఆర్ ఎఫ్ మరియు డి డి ఆర్ ఎఫ్ బృందాల అధికారులకు కూడా పలు సూచనలను చేశారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


# తెలంగాణ ప్రజలను అవమానించిన మార్వాడీ అధ్యక్షుడి పై చర్యలు తీసుకోవాలి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 20.**జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు.. కొండపర్తి బాలాచారి వలిగొండ బిజినెస్ జేఏసీ.. గౌరవాధ్యక్షులు .....కొండపర్తి బాలాచారి.

తెలంగాణ సమాజాన్ని అవమానిస్తూ తెలంగాణ వ్యక్తులు పని చేత కాదు వాళ్ళు వెయ్యి రెండు వేల రూపాయలు వస్తె తాగి పడుకుంటారు అని ఒక టీవీ ఛానల్ చర్చలో మాట్లాడిన వ్యక్తి గుజరాతీ మార్వాడీ రాష్ట్ర అధ్యక్షుడు జిగ్నేష్ జోషి పై చర్యలు తీసుకోవాలని జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండపర్తి బాలా చారి డిమాండ్ చేసారు ఈ రాష్ట్రం లో నాసిరకమైన వస్తువులతో వ్యాపారం చేస్తూ ఈ రాష్ట్ర ప్రజలను అవమానం చేస్తారని అన్నారు ఈ సందర్భంగా అటువంటి వ్యాఖ్యలు చేసిన వ్యక్తి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు లేని పక్షంలో ఆ వ్యాఖ్యలు చేసిన వ్యక్తి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు క్షమాపణ చెప్పకుంటే మార్వాడీ వస్తువులను తెలంగాణ ప్రజలు బహిష్కరించాలి అని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశాడు మార్వాడీ ల పై రాబోయే రోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని వాళ్ళ దుకాణాల్లో తెలంగాణ ప్రజలు కొనకుండా చేస్తామని మార్వాడీ లను హెచ్చరి



# మద్యం దుకాణాల టెండర్ల ఫీజును భారీగా పెంచిన తెలంగాణ ప్రభుత్వం



::2::

**4. Application Fee:-**

Application fee for each application for each A4 liquor shop shall be fixed at Rs.3.00 lakhs (Three lakhs only), for the licence period 2025-27. This application fee is non-refundable.

**5. Reservation:-**

The following shall be the allotment of A4 liquor shops to Gouds, SC & ST communities:

| Sl. No. | Category | Percentage |
|---|---|---|
| 1 | Gouds | 15% |
| 2 | ScheduledCastes(SC) | 10% |
| 3 | ScheduledTribes (ST) | 5% |

6. Only persons belonging Goud / SC / ST community shall apply for allotment of A4 liquor shops notified for the category by making application in the prescribed form along with requisite fee.

7. The number of A4 liquor shops to be notified for each of the above category in a district shall be proportional to the population of that category in the district to the total population of the category in the state.

8. The A4 liquor shops to be allotted to each of the above category in a district shall be decided by drawl of lots to be conducted by the concerned District Collector in a transparent manner as per schedule specified and according to guidelines issued by Commissioner, Prohibition and Excise.

**9. Selection Process:-**

After the due date for receipt of applications, the applications shall be scrutinized and District Collector shall conduct a drawl of lot to select the successful applicant for each A4 liquor shop, as per schedule specified by Commissioner, Prohibition & Excise.

10. The drawl of lot shall be conducted in the presence of applicants or their authorized representatives.

**Taxation:-**

**11. Retail Shop Excise Tax (RSET)**

Retail Shop Excise Tax for different population slabs in the license period 2025-27 are continued as such from license period 2023-25 and are as follows: Retail Shop Excise Tax (RSET) Slabs

Contd...3/-

**సి కె న్యూస్:**మద్యంపై భారీగా ఆదాయాన్ని రాబట్టడానికి అన్ని ధరలను పెంచుతున్న రేవంత్ సర్కార్

గతంలో ఉన్న రూ.2 లక్షల టెండర్ ఫీజును రూ.3 లక్షలకు పెంపు

నగరాల్లో ఉండే %ూా%4 లిక్కర్ షాపుల 2 సంవత్సరాల ఫీజు రూ.10 లక్షలు

# మొగిలిపాకలో ఘనంగా బొడ్రాయి పండుగ వేడుకలు

- బొడ్రాయి వద్ద యజ్ఞహెూమాన్ని నిర్వహిస్తున్న గ్రామ నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 20.** మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో బుధవారం శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి బొడ్రాయి(నాభిశిల) మూడో వార్షిక మహెూత్సవం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ భక్తులు బొడ్రాయికి భక్తిశ్రద్ధలతో జలాన్ని పోసి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. అలాగే గ్రామ దేవతలకు యజ్ఞహెూమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని వేద పండితుల వేదమంత్రోశ్చరణలతో బొడ్రాయికి, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని మహిళలు విచ్చేసి బొడ్రాయికి, గ్రామ దేవతలకు జలాలను పోసి ప్రత్యేక అభిషేకాలను, పూజలను చేసి మొక్కులను చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా అభయ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవత ఆశీర్వాదంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య గౌడ్ యాస అంజిరెడ్డి యాదవ సంఘం అధ్యక్షుడు మర్ల మల్లేశం నరసయ్య వెంకన్న పాపయ్య శ్రీశైలం రఘుపతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి శ్రీధర్ రెడ్డి నరసింహ ఉక్కుర్తి నవీన్ బజరంగ్ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలి ....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రతి ఆసుపత్రి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి
- ప్రైవేట్ ఆసుపత్రులలో ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి
- ఆరోగ్య శ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఆసుపత్రులు ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి
- హెచ్.ఎం.ఎస్, వైద్య ఖర్చుల నియంత్రణ, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర యాక్ట్ లపై ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -20:** ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి ప్రైవేట్ డాక్టర్లు, ప్రైవేట్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ లకు బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన, శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.
జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వైద్య రంగానికి సంబంధించి చట్టాల పట్ల ప్రైవేట్ ఆసుపత్రుల వారికి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, హాస్పిటల్ మేనేజ్మెంట్ సిస్టం (హెచ్.ఎం. ఎస్.), వైద్య ఖర్చుల నియంత్రణ, పిసి పి.ఎన్.డి.టి., క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, ఎంటిపీ యాక్ట్, ఐ.వి.ఎఫ్. సరోగసి నియమాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు ప్రజలకు అందించాలనే ఉద్దేశ్యంతో సంబంధిత చట్టాలపై ట్రైనర్ల ద్వారా శిక్షణ అందిస్తున్నామని అన్నారు.
మన వాహనాలకు ఏ విధంగా రిజిస్ట్రేషన్, లైసెన్స్ తీసుకుంటామో, అదే విధంగా ప్రైవేట్ ఆసుపత్రులు కూడా తప్పనిసరిగా వంద శాతం క్లినికల్ రిజిస్ట్రేషన్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
ప్రైవేటు ఆసుపత్రులు పాటించాల్సిన నిబంధనలు ప్రభుత్వం నిర్ణయిస్తుందని అన్నారు.
ప్రతి ఆసుపత్రిలో వివిధ వైద్య సేవలకు వసూలు చేసే ఫీజుల వివరాలు, ధరల పట్టిక ప్రదర్శించాలని అన్నారు. నిరుపేదలకు ఎంపానెల్మెంట్ ఆసుపత్రులలో 10 లక్షల రూపాయల చికిత్స అందించాలని ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం అమలు చేస్తుందని, ఈ పథకం పట్ల అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.
ఒకే చికిత్సకు సీఎం రిలిఫ్ ఫండ్, ఆరోగ్య శ్రీ రెండు చోట్ల క్లెయిమ్స్ చేస్తున్నారని, ఈ పద్ధతి మారాలని అన్నారు. ఐ.వి.ఎఫ్ ఫర్టిలిటీ సెంటర్ నిర్వహణలో నిబంధనలు పాటించాలని అన్నారు. హైదరాబాద్ కేసులో టెస్ట్ ట్యూబ్ బేబి నుంచి మానవ రవాణా వరకు తప్పులు జరిగాయని, అటువంటివి నివారించేందుకు మనం నిబంధనలు పాటించాలని అన్నారు.
ఫర్టిలిటి సెంటర్, ఐ.వి.ఎఫ్. క్లినిక్, జెనెటిక్ కౌన్సిలింగ్, నర్సింగ్ హెూమ్, డయాగ్నొస్టిక్, స్పీచ్ థెరపీ వంటి అనేక రకాల ఆసుపత్రులు వస్తున్నాయని, వీరందరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. స్పీచ్ థెరపీ పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అక్కడ క్వాలిఫైడ్ వైద్యులు ఉన్నారా వంటి అంశాలు పరిశీలన చాలా అవసరమని అన్నారు.
ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం, అగ్ని ప్రమాదాల నివారణకు వాహనాలు వచ్చేలా ఫైర్ క్లియరెన్స్ ఉండాలని అన్నారు. హైదరాబాద్ లో ఓల్డ్ సిటీ లో అగ్ని ప్రమాదం కారణంగా ఒక ఇంట్లో మూడు తరాలకు చెందిన ప్రజలు మరణించారని, ఫైర్ సేఫ్టీ నిబంధనలను ఆసుపత్రులు తప్పనిసరిగా పాటించాలని, ఇందులో ఎటువంటి సడలింపు ఇవ్వడం కుదరదని కలెక్టర్ స్పష్టం చేశారు.
డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు, టీబీ నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు తమ సహకారం అందిస్తున్నారని అన్నారు. ఆరోగ్యకరమైన ఖమ్మం జిల్లాను తయారు చేయడంలో ప్రైవేట్ ఆసుపత్రులు తమ సహకారం అందించాలని అన్నారు.
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.సి.పి.ఎన్.డి.టి, ఇతర చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.
ఐ.ఎం.ఏ. జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపుపై హై కోర్టు స్టే ఇచ్చిందని, దీనిని మున్సిపాలిటీ లలో అమలు అయ్యేలా చూడాలని అన్నారు. చిన్న ఆసుపత్రులకు ఫైర్ సేఫ్టీ అంశంలో కొంత సడలింపు ఇవ్వాలని అన్నారు. అనంతర ప్రైవేటు ఆస్పత్రుల నిర్వహణ పట్ల ప్రైవేట్ వైద్యులు అందించిన సూచనలు, సలహాలను కలెక్టర్ తెలుసుకున్నారు.
ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా. బి. కళావతి బాయి, డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. చందు నాయక్, డా. వెంకట రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ., స్టేట్ టి.ఓ.టి. లు డా. కల్పన తోరన్, ఎస్.ఎం.ఓ. డా. మురారి రాజేంద్రప్రసాద్, డాక్టర్ నారాయణ మూర్తి, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలాజిస్టులు, రేడియోలజిస్టులు, డాక్టర్లు, హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్లు, డెమో సుబ్రహ్మణ్యం, స్థాటస్టికల్ ఆఫీసర్ నవీన్ కుమార్, డిపిఎం. దుర్గ, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, డిడిఎం. నాగరాజు, డిఎస్ఓ వేణు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ.రాజీవ్ గాంధీ గారి జయంతి

తన దూరదృష్టితో ఆధునిక భారత నిర్మాణానికిబి
బాటలు వేసిన మార్గదర్శి ప్రియతమ నేత
మాజీ ప్రధానమంత్రి
బిశ్రీ. రాజీవ్ గాంధీ గారి 81వ, జయంతి.





**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 20.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మహానుభావునికి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లోన మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్, %చీూఖ×%, నాయకులు అభిమానులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య మాజీ ఎంపీపీ సత్యనారాయణ కాసుల వెంకన్న ఈతాప రాములు బత్తిని సహదేవు ఐటి పాముల రవీంద్ర మైసోల్లా ప్రవీణ్ కొండూరు భాస్కర్ పబ్బు సురేందర్ సయ్యద్ మల్లికార్జున్ మారగోని నరసింహ తిరుపతయ్య మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మితంగా పర్యటన చేసిన జిల్లా కలెక్టర్...




**సి కె న్యూస్** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య ఆకస్మితంగా తనిఖీ చేయడం జరిగింది ఆసుపత్రిలో ప్రతి ఒక్క వాడు కు తిరిగి పరిశీలించడం జరిగింది మరియు పేషంట్లతో మాట్లాడి తమ యొక్క సమస్యల గురించి అడగడం జరిగింది సుప్రిడెంట్ రమేష్ తో మాట్లాడి ఆసుపత్రిలో సదుపాయాలు ఏవేవి తక్కువగా ఉన్నాయో తెలుసుకోవడం జరిగింది మరియు మెడిసిన్స్ స్టాక్ గా ఉన్నాయా లేదా అడగడం జరిగింది జిల్లా కలెక్టర్ తో పాటు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి మరియు డి ఎం ఓ పాల్గొనడం జరిగింది...

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా




**ఆగస్టు 20 (సీ కే న్యూస్) చేగుంట:** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చేగుంట మండలంలో రాజీవ్ గాంధీ నివాళులు అర్పించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్ గారు మరియు ప్యాక్స్ చైర్మన్ పరమేష్. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. మాజీ సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ . కాంగ్రెస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి . జూకంటి రాజా గౌడ్. తదితరులు పాల్గొన్నారు

# ఎల్ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎల్ ఎస్ ఫౌండేషన్ లగ్గాల సత్తమ్మ సోమయ్య, శోభ పురుషోత్తం ఆధ్వర్యంలో బుధవారం 52 మంది విద్యార్థిని విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతలు లగ్గాల శోభ పురుషోత్తం మాట్లాడుతూ.. విద్యార్థి, విద్యార్థినులకు క్రీడా దుస్తులు అందజేయడమే కాకుండా పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనలో తమ సహాయ సహకారాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా దాతలను గ్రామ యువకులు, పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెండం పురుషోత్తం, గౌడ సంఘం అధ్యక్షులు రాగటి యాదగిరి, ఉపాధ్యాయులు చిన్నం స్వామి,రవి కుమార్,శ్రీనివాసాచారి,అనురాధ,వెంకటేష్,ఫౌండేషన్ సభ్యులు లగ్గాల నరహరి,యువకులు కోల సోమేష్, గాడిపల్లి ఉదయ్ కుమార్,రాగటి స్వామి, జోగు లక్ష్మణ్,రాగటి పరుషారాములు,నరేష్,విఘ్నేష్,నరేష్,మధు,సాయి,శేషు గ్రామస్థులు లక్ష్మణ్,అశోక్, వీరస్వామి,స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు రైతులకు ఆందోళన వద్దు,

- మండల ఎమ్మార్వో వెల్లడి



**ఆగష్టు 20 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల రైతులకు, రైతు సంఘాలకు, ప్రజాప్రతినిధులకు తెలియజేయునది ఏమనగా రాష్ట్రానికి కేంద్రం నుండి కేటాయించబడిన యూరియా ప్రతి సంవత్సరం లాగానే,ఈ సంవత్సరం కూడా కేటాయించడం జరిగింది. కానీ కొద్దిమంది దళారులు, వ్యక్తులు కావాలని యూరియా అందుబాటులో లేదని తప్పుడు ప్రచారం చేస్తూ, కృత్రిమ కొరత సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. తత్ఫలితంగా వచ్చేనెల కావలసిన యూరియా కూడా ఇప్పుడే కొని పెట్టుకుందాం అనే ఆలోచనతో కృత్రిమ కొరత ఏర్పడుతుంది. కావున సెప్టెంబర్ నెలలో కావలసిన యూరియా కేంద్రం నుంచి కచ్చితంగా, ఆ నెలలో సరఫరా చేయడం జరుగుతుంది.కావున అనవసరంగా దొరకదేమో అనే భయంతో రైతులు ఇప్పుడే కొని పెట్టుకోవడం వలన, యూరియాకు కృత్రిమ కొరత ఏర్పడుతుంది. కావున రైతులు వచ్చే నెల అనగా సెప్టెంబర్ నెల అవసరం కోసం, వచ్చే నెల లోనే కచ్చితంగా యూరియా సరఫరా ఉంటుంది, కావున రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన పడవలసిన అవసరం లేదని చేగుంట మండల తాసిల్దార్ మరియు చేగుంట మండల వ్యవసాయ అధికారి పత్రికముకంగా తెలియజేసినారు. అలాగే ఎవరైనా కావాలని యూరియాని కృత్రిమ కొరత సృష్టించినట్లయితె ,కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలాగే రైతులు యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడుకోవచ్చని రైతులకి తెలియజేయడం జరిగింది, మోతాదుకు మించి యూరియా వాడిన దాని ఫలితాలు ఉండవని, తెగుళ్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్ మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, ఆర్ ఐ జై భారత్ రెడ్డి మరియు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# వైరా రిజర్వాయర్ ను పర్యాటకంలో ఉన్నతంగా తీర్చిదిద్దాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పర్యటకుల అవసరాలు, బోటింగ్, వసతుల కల్పనలకు చర్యలు
- మత్స్యకారుల జీవనోపాధికి చేపలు అందించేందుకు చర్యలు చేపట్టాలి
- వైరా రిజర్వాయర్ పర్యటక ప్రాంతాలు పరిశీలించి, మత్స్య విత్తన క్షేత్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అగస్టు -20:** పర్యాటక ప్రాంతాలలో మౌళిక వసతుల ఏర్పాటుతో, పర్యాటకంలో జిల్లాను ఉన్నతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం వైరా కేంద్రంలోని రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతం గుట్టలను, బోటింగ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. కావాల్సిన మౌళిక వసతుల ఏర్పాటు గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆనకట్ట సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
అనంతరం మత్స్య విత్తన క్షేత్రం ను కలెక్టర్ అనుదీప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మత్స్య శాఖ విత్తన కేంద్రంలో మౌళిక వసతులను పరిశీలించారు. మత్స్యశాఖ విత్తన కేంద్రంలో పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతాన్ని టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. బోటింగ్, కాటేజ్ గదులు, బిల్డింగ్ మరమ్మత్తులకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు.
మత్స్యకారులకు జీవనోపాధి కల్పించడం కోసం జిల్లాకు సంబంధించి మత్స్యకార సహకార సంఘాలు, వేల మంది సభ్యులందరికీ ఉపయోగపడే విధంగా చెరువులలో చేప పిల్లలు సరఫరా చేయడానికి చర్యలు చేపట్టాలని అన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ వెంట మత్స్య శాఖ ఎడీ శివప్రసాద్, జిల్లా టూరిజం శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, వైరా తహసిల్దార్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వేణు, అధికారులు, మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 25 నుండి 30 వరకు తెలంగాణ విద్యార్థి పోరు (జీబు జాత) యాత్ర.

### రాజకీయ మైలేజ్ కోసమే విద్యారంగంలో రేవంత్ రెడ్డి కొత్త హామీలు.

### కాంపాటి పథ్వీ పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 20,** రాజకీయ మైలేజ్ కోసమే విద్యా రంగంలో రేవంత్ రెడ్డి కొత్త హామీలు ఇస్తున్నారని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వీ విమర్శించారు. ఈ రోజు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యం లో ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యదర్శి మునిగల శివ ప్రశాంత్ అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పథ్వీ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వలన ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో లక్షల రూపాయల వసూలు చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు, కళాశాలలను నడిపిస్తున్న ,ఫీజులు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు లేక టీచర్ పోస్టుల ఖాళీల మూలాన విద్య వ్యవస్థ కుంటుపడుతున్నది అన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. విద్య బాగు కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 07 శాతానికి మించి బడ్జెట్




కేటాయించకపోవడం మూలాన ప్రభుత్వ విద్యా వ్యవస్థ గాడి తప్పింది అన్నారు. వెంటనే విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి నియమించకుండా కాలయాపన చేస్తూ 500 పైగా ఎంఈఓ,28 డిఇఓ పోస్టుల ఖాళీలల మూలాన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసే విద్య అధికారులు లేకపోవడం వల్ల గురుకులాలలు, సంక్షేమ హాస్టల్లో నిత్యం విద్యార్థులు కల్తీ ఆహారంతో అస్వస్థకు గురవుతున్నారని వాపోయారు.అలాగే విద్య ప్రమాణాలు దెబ్బతింటున్నాయి అని అన్నారు. పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగల శివ ప్రశాంత్ మాట్లాడుతూలి రాష్ట్రంలో 8000 కోట్ల రూపాయల పెండింగ్ ఫీజు విడుదల చేయకపోవడం వలన విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు భద్రాచలం డివిజన్ అధ్యక్షులు రామ్ చరణ్ డివిజన్ నాయకులు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా నివాళులు



సీ కే న్యూస్:భారతదేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, %ూాజూ% చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్లు నోముల వెంకట్ రెడ్డి, ఎగిరి యాదగిరి, తాజా మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు తండ శ్రీశైలం, కట్టేకోల హనుమంతు, పంజాల నర్సయ్య, గుండెగాని ఐలయ్య, నాగం లక్ష్మారెడ్డి, దేవరకొండ శ్రీను, ఎద్దు వెంకన్న, రంగ స్వామి, బొంత అంజయ్య, దొంతరబోయిన భాస్కర్, దిగోజు శ్రీను, వెలమకన్నె స్వామి, కొంగరి పరుషరాములు, బద్దుల వెంకన్న, బూడిద శేఖర్, రంగ పరుషరాములు, బొడ శ్రీను, ఎలగందుల మహేష్, చిత్తర్ల అనిల్, గుండెగాని కిరణ్, తొండల అనిల్, దిగోజు సురేంద్ర చారి, రాచమల్ల ప్రసాద్, మనోహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు....

# మండల మహిళ సమాఖ్య మహాజన సభ - జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది.







సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్

గత సంవత్సరం మండల సమాఖ్య సాధించిన ప్రగతి మరియు భవిష్యత్ లో చేపట్టబోయే కార్యక్రమాల గూర్చి చర్చించడం జరిగింది.

- సెర్ప్ అమలు చేస్తున్న అన్ని అజెండా అంశాలపై చర్చించడం జరిగింది.
- నూతన సంఘాల ఏర్పాటు, దివ్యాంగుల సంఘాల ఏర్పాటు,వయో వృద్ధుల సంఘాల ఏర్పాటు, కిషోర బాలికల సంఘాల ఏర్పాటు పై చర్చించడం జరిగింది.
- అనంతరం మండల సమాఖ్య నెలవారీ సమావేశం నిర్వహించడం జరిగింది.
- సమావేశం లో ప్రత్యేక అతిథులుగా గౌరవ అడిషనల్ %ణ=ణూ% జంగా రెడ్డి,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కందుకూరి రేణుక,జిల్లా సమాఖ్య కార్యదర్శి రచ్చ పల్లవి , %ఖూవీ ×దీ% ప్రభాకర్ , %ఖూవీ% నాన్ ఫామ్ బాలరాజు, %ూచీ =వీ% రామకృష్ణ,

మండల సమాఖ్య ఏపీఎం జి నర్సింహ్మా, మండల సమాఖ్య కార్యదర్శి మాధవి, కోశాధికారి కవిత, సీసీ లు వెంకన్న, భాస్కర్, %ూచీ-ూంర్% మేనేజర్ సంధ్య,మండల సమాఖ్య స్టాఫ్ చంద్ర స్వామి, మానస,గ్రామ సంఘాల ఓబి లు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోటీ లేని భారత్ లేబర్ ప్రజా పార్టీ రద్దు ప్రతిపాదన.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఆగస్టు 20,ఎన్నికల్లో పోటీలో లేని రాజకీయ పార్టీని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించాలని ప్రతిపాదిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత్ లేబర్ ప్రజా పార్టీ గత ఆరు సంవత్సరాలుగా జరిగిన లోక్‌సభ ఎన్నికలలో గాని, రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గాని, ఉప ఎన్నికలలో గాని తమ అభ్యర్థులను పోటీకి నిలబెట్టలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం%-%1951 లోని సెక్షన్ 29ఏ ప్రకారం ఆ పార్టీ విధివిధానాలు అమలు చేయకపోవడం స్పష్టమైందని కలెక్టర్ వివరించారు.

ఆర్టికల్ 324, ప్రజా ప్రాతినిధ్య చట్టం%-%1951 లోని సెక్షన్ 29ఏ క్రింద ఎన్నికల కమిషన్ తన అధికారాలను వినియోగించుకుంటూ, పై పార్టీని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించేందుకు ప్రతిపాదన చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ప్రాతినిధ్యం ఏమైనా ఉంటే ఆ పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి ఈ నెల 25వ తేదీ లోగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి అఫిడవిట్ సమర్పించవలసిందిగా సూచించారు. ఈ నెల 29వ తేదీన విచారణ నిర్వహించనున్నందున పార్టీ అధ్యక్షుడు లేదా ప్రధాన కార్యదర్శి తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

ఎలాంటి సమాధానం రాకపోతే, పార్టీ తరపున ఏ అభ్యంతరం లేనట్టుగా పరిగణించి, ఎన్నికల కమిషన్ రద్దు ఉత్తర్వులు జారీ చేస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# రైస్ గ్రాండ్ రెస్టారెంట్ కు ఎటువంటి అనుమతులు లేవు.

- ఏదో వచ్చామా వెళ్ళామా అన్న రీతిగా ఫుడ్ ఇన్స్పెక్టర్ తీరు.
- కల్తీ బిర్యానీ తిన్న నాటి సంఘటన బహిర్గతం చేయలేదు. నేటి సంఘటన బహిర్గతం చేస్తారా?
- నాడు మున్సిపాలిటీ నేడు కార్పొరేషన్ లో ఎటువంటి అనుమతులు లేని రైస్ గ్రాండ్ రెస్టారెంట్.
- అధికారుల అండదండలతో విర్రవీగుతున్న యాజమాన్యం.
- మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అన్న రీతిగా యాజమాన్యం తీరు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,ఆగస్టు 20,కొత్తగూడెంలో అక్రమ బిర్యాని రెస్టారెంట్లు రోజురోజుకి జోరు అందుకుంటున్నాయి. ఫుడ్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లేకపోవడం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫుడ్ ఇన్స్పెక్టర్ లేకపోవడంతో అక్రమ బిర్యాని రెస్టారెంట్లు మూడు పూలు ఆరుకాయలుగా వారి వ్యాపారాలు కొనసాగుతున్నాయి. గత మూడు నెలల క్రితం కుళ్ళిపోయిన బిర్యాని రైస్ గ్రాండ్ రెస్టారెంట్లో రావడంతో బాధితులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే సానిటేషన్ సిబ్బంది స్పందించి రెస్టారెంట్లో కుళ్లిపోయిన బిర్యాని నీ గుర్తించి పరీక్షల నిమిత్తం పంపించినారు. సంఘటన జరిగిన వారం తర్వాత ఫుడ్ ఇన్స్పెక్టర్ బృందం రైస్ గ్రాండ్ హోటల్లో పర్యవేక్షించి అన్ని రకాల శాంపిల్స్ సేకరించి వెళ్లడం జరిగింది. కంప్లైంట్ ఇచ్చిన వారికి గాని ఉన్నతాధికారుల కు నివేదిక అందజేయకపోవడం వారి పనితనానికి నిదర్శనం. కుళ్ళిపోయిన బిర్యాని సంఘటన జరిగిన రోజే ఫుడ్ ఇన్స్పెక్టర్ రావాల్సింది. కానీ వారు వారం తర్వాత తీరికగా రావడంతో అక్కడ ఏమి జరిగి ఉంటుందో ప్రతి ఒక్కరికి అర్థమైంది. మరలా అటువంటి సంఘటనే ఆగస్టు నెలలో జరిగింది. పాల్వంచ నుంచి వచ్చిన ముగ్గురు యువకులు బిర్యాని తింటుండగా ఒకరికి కుళ్ళిపోయిన బిర్యాని మాంసం రావడంతో వారు యాజమాన్యాన్ని నిలదీయడం యాజమాన్యం వారితో భేరసారాలు జరపడం వారు తిరస్కరించడం తో వారిని బెదిరించడం జరిగింది.ముగ్గురులో ఒకరు హాస్పటల్ పాలు అయిన సంఘటన జరిగింది. వారు ఏకంగా కలెక్టర్ కార్యాలయం లోనే ఫిర్యాదు చేసినారు. అప్పుడు కూడా ఫుడ్ ఇన్స్పెక్టర్ సంఘటన జరిగిన మరుసటి రోజు వచ్చి శాంపిల్స్ సేకరించి వెళ్లడం జరిగింది. ఏదో వచ్చామా వెళ్ళామా అన్న తీరుగా ఫుడ్ ఇన్స్పెక్టర్ తీరు పలువురి బిర్యాని ప్రియులకు ఆగ్రహం తెప్పిస్తుంది. మూడు నెలల క్రితం జరిగిన సంఘటన నేటి వరకు దానికి సంబంధించిన రిపోర్టు బహిర్గతం చేయని ఫుడ్ ఇన్స్పెక్టర్లు. మరలా ఆగస్టులో జరిగిన సంఘటన జరిగిన రోజు రాకుండా మరుసటి రోజు వచ్చిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు. ఇదంతా చూస్తుంటే రెస్టారెంట్లకు అండగా ఫుడ్ ఇన్స్పెక్టర్ లే అండగా ఉంటున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. సంఘటన జరిగి ఎన్ని రోజులు అవుతున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని పలువురు వాపోతున్నారు. రైస్ గ్రాండ్ రెస్టారెంట్ కు ఎటువంటి అనుమతులు ఆనాటి మున్సిపాలిటీ నుండి గాని నేటి కార్పొరేషన్ నుండి గాని లేవు అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆయన కూడా అధికారుల అండదండలతో రైస్ గ్రాండ్ రెస్టారెంట్ మూడు పూలు ఆరు కాయలుగా విరజల్లుతుంది. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం తో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు శాశ్వతంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ ని ఏర్పాటు చేయాలని రైస్ గ్రాండ్ రెస్టారెంట్లో కుళ్ళిపోయిన బిర్యాని తిన్న వారికి న్యాయం చేయాలని ఇటువంటి రెస్టారెంట్లను తీసివేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# ఆగస్ట్ 22న పనుల జాతర - 2025 ప్రారంభం.....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 20 మండలాల్లోని 571 గ్రామాలలో ఒకే రోజు పనుల జాతర నిర్వహణ
- పనుల జాతర - 2025 పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఆగస్టు -20:
ఆగస్టు 22న పనుల జాతర- 2025 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవం, క్రొత్త పనులకు భూమి పూజ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టుటకు గాను “పనుల జాతర -2025“ ను నిర్వహించుటకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

ఖమ్మం జిల్లాలోని 20 మండలాల పరిధిలోని 571 గ్రామాలలో ఆగస్టు 22న “పనుల జాతర-2025“ నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాలలో చేపట్టిన, చేపట్టనున్న పనులకు ఈ సందర్భంగా ప్రారంభోత్సవాలు, భూమి పూజలు నిర్వహించనున్నామని అన్నారు. పనుల జాతర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఆయా నియోజక వర్గాల పరిధిలో పాల్గొంటారని అన్నారు.

నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, “ఇందిరా మహిళా శక్తి %-% ఉపాధి భరోసా” క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులు పశువుల కొట్టం, కోళ్ళ, గొర్రెల షెడ్, పండ్ల తోటలు, వానపాముల ఎరువుల తయారీ, అజోలా పిట్ నిర్మాణం, “జలనిధి” క్రింద వాన నీటి సంరక్షణ-భూగర్భ జలాలు పెంచే ఫారమ్ పాండ్స్, ఊట కుంటలు వంటి పనులకు ప్రారంభోత్సవాలు, భూమి పూజలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు.

ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కూలీలను, దివ్యాంగులను, పారిశుధ్య కార్మికులను, హరిత సంరక్షకు లను ఈ సందర్భంగా సన్మానిస్తామని, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు అనగా ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్-ఇంజనీరింగ్, వాటర్ షెడ్ వంటి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రెవిన్యూ కాలనీలో పడకేసిన పారిశుద్ధ్యం......!

- పంచాయతీ అధికారుల నిర్లక్ష్య ఫలితం ఆస్పత్రి పాలవుతున్న జనం...!
- రెవెన్యూ కాలనీలోని మురుగు నీటిని తొలగించ కపోతే పంచాయతీ కార్యాలయం ముట్టడిస్తాం....!
- సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి.
- రెవెన్యూ కాలనీలో సిపిఐఎం ఆధ్వర్యంలో సమస్యల అధ్యయనయాత్ర



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్) ఆగస్టు 20,భద్రాచలం పట్టణంలోని నడిబొడ్డున ఉన్నటువంటి రెవెన్యూ కాలనీలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్య ఫలితంగా పారిశుద్ధ్యం పడకేసి ప్రజలు రోగాల బారిన పడి ఆస్పత్రి పాలవుతున్నారని వెంటనే రెవెన్యూ కాలనీలో యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐఎం 11వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ కాలనీలో నిర్వహించిన సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా కాలనీలోని ఐదవ వీధిలో మూడు నెలల క్రితం పంచాయతీ అధికారులు రోడ్డు మరమ్మతుల కోసం తోలిన గ్రావెల్ మట్టిని చదును చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేసిన ఫలితంగా ఊర్లోని మురుగు నీరు అంత వీధిలోకి చేరడంతో దోమలు పందులు స్వైర్విహారం చేస్తూ స్థానిక ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అక్కడ ప్రజలు సిపిఎం నాయకుల వద్ద తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారికి కూతవేటు దూరంలో ఉన్న రెవెన్యూ కాలనీ మురికివాడను తలపిస్తుంది అంటే పట్టణంలోని శివారు ప్రాంతాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఓవైపు వర్షాలు వరదలతో సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటే పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటమే కాకుండా ఇటువంటి సమస్యలకు వారే కారణమవడం విడ్డూరంగా ఉందని అన్నారు. మూడు నెలల క్రితం గ్రావెల్ మట్టిని తోలిన పంచాయతీ అధికారులు ఇప్పటివరకు చదువు చేయకపోవడం వల్లనే ఈ ప్రాంత ప్రజలు రోగాల బారిన పడుతున్నారని దీనికి పంచాయతీ అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. రెండు రోజుల్లో రెవెన్యూ కాలనీలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించి పారిశుద్ధ్యపానులు చేపట్టకపోతే స్థానిక ప్రజలతో పంచాయతీ కార్యాలయం ముట్టడిస్తామని నర్సారెడ్డి హెచ్చరించారు. ఈ అధ్యయన యాత్రలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారేల్లి సంతోష్ కుమార్ శాఖ కార్యదర్శి పుణ్యవతి నాయకులు రౌతు గణపతి గుండ్ల రాణి ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు ఎర్రంశెట్టి పూర్ణిమ స్థానిక నాయకులు సూరమ్మ సావిత్రమ్మ రాజ్యలక్ష్మి మణమ్మ సరిత శ్రీను బాబు తదితరులు పాల్గొన్నారు

# సర్పంచి పదవి కాలం అయిపోయి రెండు సంవత్సరాలు కావాస్తున్న పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం



- గ్రామ పంచాయతీలకు సర్పంచులు లేక బోనాల పండుగలు విలవిలలాడుతున్నాయి
- బిజెపి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ

సి కే న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 20: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అవుతున్నా కూడా గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగక ,పంచాయతీలకు సర్పంచులు లేక, గ్రామాలలో ఏ పనులు జరగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం లేదు. గ్రామాలలో జరుగుతున్నటువంటి గ్రామ దేవతల బోనాల పండుగలు సర్పంచులు లేక ఘనంగా జరపలేకపోతున్న గ్రామస్తులు, ఏ నాయకుడైనా ఆదుకుంటారా అని ఎదురుచూసే రోజులు ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు జరుగుతున్నాయి. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని భావిస్తూ సర్పంచ్ పదవి కాలం అయిపోయి కూడా రెండు సంవత్సరాలు అవుతున్నది . పంచాయితీ ఎలక్షన్లు పెట్టలేని రాష్ట్ర ప్రభుత్వాన్ని గ్రామ దేవతలు సైతం క్షమించరూ . గ్రామంలో ప్రథమ పౌరుడు లేక గ్రామ నాయకులపై ఒత్తిడి పడుతుందని, బోనాలు పండుగలు జరగాలంటే వీధిలైట్లకు గాని ,డోజర్లకు గాని ,వేరే నాయకులను ముష్టి అడుక్కునే పరిస్థితి గ్రామపంచాయతీలకు వచ్చిందని ఈ పద్ధతి ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్నప్పుడే జరుగుతుందని రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్ ఎద్దేవా చేశారు. అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిపి గ్రామంలో ప్రథమ పౌరుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ బాబు ని కలిసిన

**తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా**



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు, చిన్న మధ్యతరహా పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ బాబుని హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ జర్నలిస్టు రాష్ట్ర నాయకులు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా

# స్వదేశీ ఉత్పత్తుల వినియోగంతో దేశ ఆర్థిక అభివృద్ధి

- స్వదేశీ జాగరణ్ మంచ్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పాలాది శ్రీనివాస్



**సి కే న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 20:**శ్రీ సరస్వతీ శిశు మందిర్ షాద్నగర్ లో స్వదేశీ ఉత్పత్తుల వినియోగంతో దేశ ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని స్వదేశీ జాగరణ్ మంచ్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ పాలాది శ్రీనివాస్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపును స్వదేశీ జాగరణ్ మంచ్ స్వాగతిస్తోందని ఆయన తెలిపారు. 1991లో స్వదేశీ జాగరణ్ మంచ్ స్థాపించినప్పటి నుండి, స్వదేశీ భావజాలాన్ని ప్రజల్లో నాటుతూ, ఆచరణలోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. స్వదేశీ, స్వావలంబనలపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ ద్వారానే భారతం శాశ్వత అభివృద్ధి సాధించగల దని స్వదేశీ జాగరణ్ మంచ్ విశ్వాసం అని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ అనిశ్చితులు పెరుగుతున్న ఈ కాలంలో... వ్యాపార మార్గాలు, చెల్లింపు విధానాలు, కరెన్సీలు ఆయుధాలుగా మారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా, పాశ్చాత్య దేశాలు రక్షణాత్మక విధానాలు అవలంబిస్తూ అధిక పన్నులు, అన్యాయపూర్వక అడ్డంకులతో ప్రపంచ ఎగుమతులను అడ్డుకుంటున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు, చైనా వంటి దేశాలు అధిక ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించి అతి తక్కువ ధరలో, నాసిరకం వస్తువులను డంప్ చేస్తూ, మన తయారీ రంగాన్ని బలహీన పరుస్తున్నాయని విమర్శించారు. ఇలాంటి పరి స్థితుల్లో స్వదేశీ ఆచరణ మన జాతీయ ప్రయోజనాలను కాపాడే ప్రధాన ఆయుధంగా మా రిందన్నారు. విదేశీ వస్తువుల వినియోగాన్ని తగ్గించడం, ముఖ్యంగా చైనా, టర్కీ వంటి శత్రుత్వ దేశాల వస్తువులు, సేవలను బహిష్కరించడం, విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదువుకు బదులుగా భారత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, స్థానిక ఉత్పత్తులు, శిల్పులను ప్రోత్సహించడం వంటి చర్యలు అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విభాగ కన్వీనర్ టీ ప్రభాకర్ రెడ్డి, సరిత, దయానంద పాఠశాల ప్రధానాచార్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఢిల్లీ సీఎంపై దాడి.. ప్రజాస్వామ్యంపై దాడి..!

- సీఎం పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి..
- తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి... కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్... జి విజయ్ కుమార్



**సి కే న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 20:**దేశ రాజధాని ఢిల్లీ సీఎం రేఖాగుప్తాపై దాడిని తెలంగాణ రాష్ట్రం బిసి కార్యదర్శి.. జి విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన చాలా దురదృష్టకరమన్నారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో ముఖ్యమంత్రి వంటి ప్రజా ప్రతినిధిపై ఇలాంటి ఘోరమైన దాడులు జరగడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో విభేదాలు చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి కాని అఘాయిత్యాలకు పాల్పడటం తగదు. ముఖ్యమంత్రిపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లే. ఇలాంటి చర్యలు అంగీకారయోగ్యం కావు. దాడి వెనుక ఉన్న అసలు కారణాలు తక్షణమే వెలుగులోకి తేవాలని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మరియు పోలీసు విభాగాన్ని డిమాండ్ చేశారు.

# క్రీడాకారులకు ప్రోత్సహం.!

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**సి కే న్యూస్ షాద్ నగర్:ఆగస్ట్ 20:**షాద్ నగర్ మున్సిపల్ స్టేడియం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.క్రీడాకారులకు ప్రోత్సహం నా వంతుగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..బుధవారం స్టేడియంలో సుమారు రూ. 2కోట్ల 75లక్షల వ్యయంతో చేపట్టనున్న కార్యక్రమాన్ని శంకుస్థాపన చేశారు.ఇందులో భాగంగా చెస్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ,,,జర్నలిస్ట్ జగన్ నిర్వహిస్తున్న చెస్ అకాడమీ ద్వారా విద్యార్థులకు,ఆసక్తి ఉన్న యువకులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు.చెస్ అకాడమీకి నా వంతు కృషి ఉంటుందన్నారు.ప్రతిభగల క్రీడాకారులను గుర్తించాలని కోరారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు జగన్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# భద్రాచలం వద్ద గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ.




జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 20,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వద్ద గోదావరి నదిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతూ, బుధవారం రాత్రి 10:05 నిమిషాలకు 48.00 అడుగులకు చేరి రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రకటించారు. ప్రస్తుతం నదీ ప్రవాహం ద్వారా 11,44,645 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతున్నదని ఆయన తెలిపారు.

ఎగువ ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో గోదావరి వరద ఉధృతి కొనసాగుతుందని పేర్కొన్న కలెక్టర్, ముంపు ముప్పు ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు ఇప్పటికే పునరావాస చర్యలు చేపట్టారని, అవసరమైతే మరిన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన వివరించారు. ప్రజల కోసం తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు ముంపు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. అదేవిధంగా, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరిలోకి దిగి స్నానం చేయరాదని, పడవ ప్రయాణాలు పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు. వరద నీరు ప్రవహిస్తున్న వంతెనలు, చెరువులు, వాగులు, కాలువల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్ఫీలు లేదా వీడియోల కోసం ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా యంత్రాంగం ప్రజలకు సులభంగా సహాయం అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు క్రింది నంబర్లకు సంప్రదించవచ్చని సూచించారు:

సబ్ కలెక్టర్ కార్యాలయం, భద్రాచలం - 08743-232444
వరదల కంట్రోల్ రూమ్ - 7981219425
జిల్లా కలెక్టర్ కార్యాలయం, పాల్వంచ - 08744-241950
ఐటీడీఏ కార్యాలయం, భద్రాచలం - 7995268352

ప్రజలందరూ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించి, సురక్షిత ప్రదేశాల్లో ఉండాలని కలెక్టర్ కోరారు. జిల్లా యంత్రాంగం 24 గంటలూ అప్రమత్తంగా పనిచేస్తూ, ప్రజలకు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారి పర్యటన వివరాలు.



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**తేదీ: 21 - 8 -2025 - గురువారం

1.ఉదయం 10: 30 నిమిషాలకు యాదగిరిగుట్ట పట్టణంలో నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు.

2.ఉదయం 11:30 నిమిషాలకు మోటకొండూరు మండలం కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

3.మధ్యాహ్నం 2:30 నిమిషాలకు ఆత్మకూరు మండల కేంద్రంలోని %జీూూ% ఫంక్షన్ హాల్ లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.

తదుపరి వివరాలు పర్యటన వివరాలు

# డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న పేషెంట్ ను పరామర్శించిన ఎమ్మెల్యే.






**సి కె న్యూస్ నల్గొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 20.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ అని నాగోల్ సుప్రజ హాస్పిటల్ లో గత కొద్ది రోజులుగా డెంగు జ్వరంతో బాధపడుతున్న వెల్వేర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి భార్యని పరామర్శించి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేసిన భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయనతోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆగమరిస్తే అంతే సంగతి

- సోలిపూర్ 5వ వార్డులోని బైపాస్ సర్వీస్ రోడ్డు పరిస్థితి
- ఐ సాడక్ రాయికల్,షాద్ నగర్ మున్సిపాలిటీ అధికారులు స్పందించాలని
- సోలిపూర్ గ్రామ నివాసి సామాజిక ఉద్యమకారుడు సింగపాగ జంగయ్య కోరారు



**సి కే న్యూస్ షాద్ నగర్::ఆగస్ట్ 20:**ఈ సందర్భంగా సింగపాగ జంగయ్య మాట్లాడుతూ షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ ఐదవ వార్డులో పైభాగమేమో డంపింగ్ యార్డ్ క్రింది భాగము డ్రైనేజ్ వాటర్ తో సోలుపూర్ గ్రామస్తులు అనేక కొత్త కొత్త రోగాలతో బాధపడుతూ అలాగే బైపాస్ రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డులు బాగాలేక బైపాస్ రోడ్డుపై వచ్చి వెళ్లే క్రమంలో సోలిపూర్ గ్రామస్తులు అనేకమంది చనిపోయిన సందర్భంలో ఎన్నో ఉన్నాయి అయినా అధికారులు గానీ షాద్ నగర్ మున్సిపాలిటీ అధికారులు కానీ ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం విడ్డూరం కనుక ఐ సాడక్ అధికారులు షాద్ నగర్ మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి బైపాస్ సర్వీస్ రోడ్డులోని పాడైపోయిన రోడ్లను బాగు చేయవలసిందిగా సోలిపూర్ గ్రామస్తులు కోరుచున్నారు

# జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించాలి



తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్

**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించి,ఆదుకోవాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు. ఎస్వీ కాన్ఫరెన్స్ ఏర్పాటుసమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించి ఆదుకోవాలని అన్నారు. సరైన సమయంలో వైద్యం అందక జర్నలిస్టులు మృతిచెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు కల్పించిన హెల్త్ కార్డు అన్ని కార్పోరేట్ హాస్పిటల్లో చెల్లుబాటు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కురుస్తున్న భారీ వర్షాలకు జర్నలిస్టులు వార్త సేకరణలో భాగంగా పలు జాగ్రత్తలు తీసుకొని వార్తా సేకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ప్రచార కార్యదర్శి సిరిల్ రాష్ట్ర నాయకులు సుక్క అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రషీద్ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



చురుకైన వాణీ కపూర్ తన గ్లామర్‌తో ప్రజలను ఆశ్చర్యపరిచింది!

# 400 హ్యాండ్ బ్యాగ్‌లు.. పెంట్‌హౌస్ కొనేయొచ్చు అమీషా!




పవన్ కల్యాణ్ %-%బద్రి%-% సినిమాతో తెలుగు చిత్రసీమకు పరిచయమైన అమీషా పటేల్, బాలీవుడ్ లో హృతిక్ రోషన్ సరసన %-%కహోనా ప్యార్ హై%-% చిత్రంతో తెరంగేట్రం చేసింది. రెండున్నర దశాబ్ధాలుగా నటిగా కెరీర్ జర్నీ సాగిస్తోంది. అయితే బాల్యంలో ఉన్నప్పటి నుంచి అమీషాకు హ్యాండ్ బ్యాగులంటే మహా పిచ్చి. ఇప్పటికి దాదాపు 300-400 హ్యాండ్ బ్యాగులు కొనుక్కున్నానని అమీషా చెప్పింది. ఇందులో ఖరీదైన అంతర్జాతీయ బ్రాండ్లు ఉన్నాయి. మార్కెట్లోకి కొత్త బ్యాగు దిగిందంటే చాలు, దాని ట్యాగ్ ధర ఎంతో అడగనే అడగదు. వెంటనే కొనేయాల్సిందే.

అమీషా సేకరించిన 400 బ్యాగులను వేలం వేస్తే వచ్చిన డబ్బుతో ముంబైలో ఒక ఖరీదైన పెంట్ హౌస్ కొనేయొచ్చు అంటే నమ్మగలరా? కొరియోగ్రాఫర్ కం డైరెక్టర్ ఫరా ఖాన్ తాజాగా అమీషా ఇంటిని పర్యటించిన సందర్భంగా తన వ్లాగ్ లో ఆసక్తికర విషయాలను పరిచయం చేసారు. అమీషాకు బ్యాగులు కొనే అలవాటుతో పాటు పుస్తకాలు కొనే అలవాటు ఉంది. తను పుస్తకాల పురుగు. బాగా చదువుతుంది. పది మందికి పుస్తకాలు కొనిస్తుంది. అలాగే ఒకరిని పొడిచి చంపేయగలిగేంత పదునైన షూలు కూడా కొనుగోలు చేస్తుందని, దానికోసం ఒక్కో జత షూస్ కోసం లక్ష వరకూ వెచ్చిస్తుందని ఫరా చెప్పింది.

దక్షిణ బొంబాయికి చెందిన అమీషా, వ్యాపార రాజకీయ కుటుంబం నుంచి పరిశ్రమకు వచ్చింది. 12 వయసులో డిజైనర్ బ్యాగులను కొనడం ప్రారంభించింది. ఒక్కో బ్యాగు కోసం లక్షల్లో ఖర్చు చేస్తుంది. అమీషా తన హ్యాండ్ బ్యాగ్‌ను ఎప్పుడూ రిపీట్ చేయదు. పరిశ్రమలో గరిష్ట సంఖ్యలో డిజైనర్ బ్యాగులను సొంతం చేసుకున్న నటి అమీషా.. అని ఫరా వెల్లడించారు.

అత్యంత ఖరీదైన బిర్కిన్ బ్యాగ్ లు అమీషా అల్మారాలో ఉన్నాయి. ప్రపంచంలోని అత్యంత ప్రత్యేకమైన బ్రాండ్లలో ఒకటైన బిర్కిన్ బ్యాగ్ ధర రూ. 2-3 కోట్ల వరకు ఉంటుంది. అల్మారా లోపల ఉన్న బ్యాగుల జాబితా తిరగేస్తే... వివరాలు ఇలా ఉన్నాయి. షెల్ఫ్ 7: హెర్మ్స్ ఎల్లో ఎవెలిన్, హెర్మ్స్ బేబీ పింక్ ఎవెలిన్, హెర్మ్స్ ఫస్చియా పింక్ ఎవెలిన్, హెర్మ్స్ ఆరెంజ్ ఎవెలిన్, హెర్మ్స్ పౌడర్ బ్లూ ఎవెలిన్, హెర్మ్స్ మినీ రెడ్ ఎవెలిన్, హెర్మ్స్ మినీ వైట్ ఎవెలిన్, డియోర్ డెనిమ్ సాడిల్ బ్యాగ్, ఫెండి ఫోన్ కేస్, ఎల్వి ఫోన్ కేస్ వంటి బ్రాండ్ల బ్యాగులను అమీషా సేకరించింది. భారీగా బరువైన బ్యాగును తగిలించుకుని కనిపిస్తే కచ్ఛితంగా కూరగాయలు కొనడానికి వెళు తున్నావా? అని అమీషాపై జోకులు వేస్తున్నారట. అమీషా షెల్ఫ్ లో కరణ్ కి ఇష్టమైన బొట్టెగా వెనెటా బ్యాగ్ కూడా ఉంది. దానిని చూపిస్తూ నువ్వు కరణ్ ని పెళ్లి చేసుకోవాలని కోరుకుంటున్నాను అని అంది. నాక్కూడా అలాగే అనిపిస్తోందని నవ్వేసిన అమీషా మేం ఒంటరిగా ఉండాలనుకున్నాం.. కాబట్టి ఇది ఒక ఆదర్శ బంధం అని చెప్పింది. రూ. 5.8 లక్షలు ఖరీదైన తన ఆండియామో లార్జ్ టోట్ బ్యాగ్ ని అమీషా ఈ సమయంలో చూపించింది. గదర్ 2తో బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా పటేల్ మరో రెండేళ్లలో ప్రారంభమయ్యే గదర్ 3 కోసం ఎదురు చూస్తానని వెల్లడించింది.



కృతి సనన్ ఫ్యాషన్ గాంభీర్యం మరియు టైమ్‌లెస్ స్టైల్

# డార్లింగ్ 50 కోట్లిచ్చి పంచేయమన్నాడా!



సినిమా ఫ్లాప్ అయితే చాలా మంది స్టార్ హీరోలు పారితోషికంలో మినహాయింపులిస్తుంటారు. కొంత మంది పూర్తి పారితోషికం తిరిగి నిర్మాతలకు చెల్లిస్తుంటారు. నిర్మాతలకు తిరిగి ఇవ్వాల్సిన పనిలేదు. కానీ నిర్మాత బాగుండాలంటే? అప్పుడప్పుడు హీరోలకు ఇలాంటి త్యాగాలు తప్పవు. సూపర్ స్టార్ కృష్ణ ను నిర్మాతల పాలిట దేవుడుగా చెబుతారు. సినిమా ఫ్లాప్ అయితే తీసుకున్న పారితోషికం మొత్తం తిరిగి చెల్లించిన ఏకైక నటుడిగా కృష్ణకు పేరుంది. ఇప్పటి జనరేషన్ హీరోలు కూడా కొంత మంది అలా చేస్తుంటారు.తాజాగా డార్లింగ్ ప్రభాస్ కూడా అలాంటి దాతృహృదయం గలవారని ఓ డిస్ట్రిబ్యూటర్ మాటల ద్వారా బయట పడింది. ప్రభాస్ హీరోగా రాధాకృష్ణ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన %-%రాధేశ్యామ్%-% భారీ అంచ నాల మధ్య విడుదలైన వాటిని అందుకోవడంలో విఫలమైన సంగతి తెలిసిందే. దీంతో నిర్మాతలకు భారీ నష్టం వాటిల్లింది. ఆ సినిమాకు గాను ప్రభాస్ 100 కోట్ల వరకూ పారితోషికం తీసుకున్నారుట. దీంతో 50 కోట్లు నిర్మాతలకు తిరిగి ఇచ్చేసి ఆ డబ్బును డిస్ట్రిబ్యూటర్లకు పంచేయమని చెప్పారుట. ఈ విషయాన్ని ఓ తమిళ డిస్ట్రిబ్యూటర్ చెప్పడంతో విషయం వెలుగులోకి వచ్చింది. మరి ఇందులో నిజమెంతో ఆ సినిమా నిర్మాతలు క్లారిటీ ఇవ్వాలి. %-%బాహుబలి%-% నుంచి ప్రభాస్ సినిమాలు పాన్ ఇండియా లో రిలీజ్ అవుతోన్న సంగతి తెలిసిందే. ఆ సినిమాలన్నీ వందల కోట్ల బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. హిట్ అయితే లాభాలు ఏ స్థాయిలో వస్తున్నాయో? ఫ్లాప్ అయితే నష్టాలు కూడా అదే స్థాయిలో ఉంటున్నాయి.

ఇటీవల రిలీజ్ అయిన ఓ రెండు అగ్ర హీరోల చిత్రాలు భారీ అంచనాల మధ్య రిలీజ్ అయినా ఫలితాలు అనుకున్న విధంగా రాలేదు? అన్న టాక్ బలంగా వినిపిస్తుంది. అదే నిజమైతే నష్టాలు తప్పవు. లాంగ్ రన్ లో వాటి భవితవ్యం ఏంటి అన్నది తేలుతుంది. ఇక ప్రభాస్ నటిస్తోన్న %-%రాజాసాబ్%-%, -%పౌజీ%-% చిత్రాలు ఆన్ సెట్స్ లో ఉన్న సంగతి తెలిసిందే.